# తీరని బాధ




కె. గౌరీసుందరి

శ్రావణం వచ్చింది.

ఊరంతా చాలా హడావిడిగా ఉంది.

ముత్తయిదువులు పేరంటాలకు వెళ్తున్నారు. పట్టు పరికిణీ కుచ్చెళ్ళు బురదలో పడకుండా చేత్తో ఎత్తి పట్టుకుని, మరియొక చేత్తో రుమాలులో మూట కట్టిన శనగలు భద్రంగా తెచ్చుకుంటున్నారు, ఆంధ్రుల ఆడబిడ్డలు.

క్రొత్త కోడళ్ళు వారి కోరికలను తల్చుకుని వారినోము ఫలించాలని పూజలు గావిస్తున్నారు.

'వదినగారూ!' పిల్చాను ఇవతల నుండి.

'రామ్మా, భారతమ్మా. పేరంటాళ్ళు వస్తారనే హడావిడి పడుతున్నాను. ఇంకా చీరైనా మార్చుకో లేదు. ఇప్పుడే కీళ్ళన్నీ కట్టేను. ఈ మధ్య ఓపిక కూడా తగ్గుతోంది. కూర్చుంటే లేవలేను. లేస్తే కూర్చోలేను. అన్నీ ఒక్కర్తినీ చేసుకోవాలంటే తెమలడం లేదు. అయ్యో! నా మతిమండా! నిన్ను గడపలో నిల్చోపెట్టే మాట్లాడుతున్నాను, చూడు. లోపలికి రా. అమ్మా' స్వాగత వచనాలు పలికారు, సీతమ్మగారు.

'ఏం వదినగారూ! సుభద్ర లేదా ఇంట్లో?' అన్నాను, చాపమీద చతికిల పడుతూ.

'ఆఁ! వుందమ్మా. వాళ్ళమ్మకి సీరియస్సుట. ఉత్తరం రాసారు. వెళ్తానంటోంది' వొక్క పలికింది.

'అలాగా! ఏమిటో జబ్బు.' ఆశ్చర్యంగా ఆత్రుతగా అడిగాను.

'జబ్బేం ఉండదులే. ఏదో చూడాలన్పించింది కాబోలు కూతుర్ని' సాఫీగా అనేసింది, సీతమ్మగారు.

'అదేమిటి వదినగారూ ఎంత సీరియస్‌గా ఉండకపోతే అలా రాస్తారు. ఎంతకైనా కన్నతల్లి. సుభద్ర అయినా చిన్నపిల్ల. దానికీ ఆత్రుతగా ఉంటుంది, నచ్చచెప్పే ఉద్దేశ్యంతో అన్నాను.

'ఆవిడకి ఇలా అస్తమానం వస్తుందిలే. ఈ శ్రావణానికి మా అమ్మాయి వస్తుంది. సరదాగా ఉంటారు. ఇలాంటి సమయాల్లో కాకపోతే కోడలనుకోవడం ఎందుకు?' చాలా తేలిగ్గా తీసి పారేసింది.

నిజానికి సుభద్ర అత్తవారింటికి వచ్చి ఏ అచ్చటా ముచ్చటా తీర్చుకుంది? ఎప్పుడు చూసినా వంటా వార్పుతోనో, పప్పు రుబ్బటం లోనో ఉంటుంది. పెళ్ళయిన కొత్తలో అందంగా, లావుగా ఉండేది. ఈ రెండేళ్ళకే సగం అయింది.

అవిడ మనస్తత్వాన్ని తలచుకుంటే

# తీరని బాధ

అక్కడ ఉండబుద్ధి కాలేదు.

'వదినగారూ మళ్ళీ వస్తాను. ఇవాళ కాస్త పనుంది' అని తొందరగా సెలవు తీసికొని బయల్దేరేను.

వాన సూచనలు కన్పిస్తున్నాయి. ఐనా వాతావరణం చాలా ప్రశాంతంగా వుంది. కానీ, నా మనస్సులో మాత్రం తుఫాను రేగిపోతూంది.

'ఛీ. ఏం మనుష్యులు! ఏం లోకం. ఇరవై ఏళ్ళయినా నిండని సుభద్ర కాపురం చేస్తోంది. తల్లిప్రాణం కంటే ఎక్కువా ముచ్చట్లు, సరదాలు? తల్లిని చూడ్డానికి పంపించనివాళ్ళా మనుష్యులేనా?

అకస్మాత్తుగా చచ్చిపోతే ఆ తల్లి? అప్పుడు పంపిస్తుందా ఈ సీతమ్మ. తన కూతురంటే తన కెంత ప్రేమో అలాక్కాదూ సుభద్ర తల్లికి మాత్రం! చిన్నప్పట్నుంచీ లాలించి పెంచి పెద్ద చేస్తుంది తల్లి. కొన్ని సంవత్సరాల బంధం ఒక్కరోజుతో తీరిపోతుంది. ఆనాటి నుంచీ సర్వ హక్కులు పరాయి వాళ్ళవై పోతాయి.

'మా అమ్మాయిని మా యింటికి పంపించండ'ని అర్థించాలి. ఇంతేకదా! లోకం తీరు.

ఆఖరి క్షణాల్లోనైనా అమ్మని చూడలేక నేనెంత బాధపడుతున్నానో, ఇదే బాధ. జన్మజన్మలకీ తీరని బాధ

'అమ్మా నిన్నెంత క్షోభ పెట్టానో కదమ్మా'

నా మనస్సు పాతిక సంవత్సరాల వెనక్కు వెళ్ళింది.

వేసవికాలం అది. విద్యార్థులకు సెలవులు. అమ్మని చూసి రెండేళ్ళు దాటుతోంది. నా మనస్సు అమ్మ మీదకు వెళ్ళింది. 'ఒక్కసారి అమ్మని చూసి వస్తే' అని మనస్సు పీకుతోంది. వేసంగి సెలవులకు, మా దగ్గరే ఉండి చదువుకుంటూన్న మరుదులు నలుగురూ తల్లితండ్రుల వద్దకు పల్లె వెళ్ళిపోయేరు. ఒక్క ఆడబడుచు మాత్రం ఇక్కడే ఉండిపోయింది.

'రాజ్యం, ఏమిటి చదువుతున్నావు?' అంటూ వెళ్ళేను. నేను వెళ్ళగానే చదువుతున్న నవల మూసి ప్రక్కని పెట్టేసి,

'ఏం వదినా' అంది రాజ్యం.

'రాజ్యం. నువ్వు మీ అన్నయ్యగార్కి సాయం ఉంటే రెండురోజులు నేను మా ఊరు వెళ్తాను' సమాధానం కోసం చూస్తూ అడిగేను.

'అమ్మో నేనా! ఒక్కర్తినీ ఉండలేను'


'మా అమ్మగార్ని చూడాలనిపిస్తోంది రాజ్యం. ఒక్క రెండురోజులేగా.'

'నేనుండలేను బాబు.' నిక్కచ్చిగా అనేసింది రాజ్యం. 'నేను రేపే వెళ్ళిపోదామనుకుంటున్నాను మా వూరు' వెళ్ళాళ్ళుండాలని వచ్చిన రాజ్యానికి వదిన వెళ్ళాలనుకునేటప్పటికి తన ప్రయాణం గుర్తొచ్చింది.

'నేను వంట బాధ్యతలేం అప్ప చెప్పను. నీకు సాయంగా పక్కింటి మామ్మగారుంటారు.'

'లేదు వదినా నాకూ మా అమ్మని చూడాలనుంది.' పదిరోజులై వచ్చిన తనకే తల్లిమీద బెంగ వస్తే రెండేళ్ళు చూసిన నాకెంత బెంగగా వుంటుంది?

మానవత్వం లేని మనుష్యులు. దేవుడెలా సృష్టించాడో. ఎప్పుడో ఒకప్పుడు తనూ అత్తవారింటికి వెళ్ళవలసిందే. పోనీ జ్ఞానం లేని పసిపిల్ల కాదు. పద్దెనిమిదేళ్ళు దాటేయి. తనకే ఇటు



వంటి పరిస్థితి వస్తే! ఎవరి సౌఖ్యం వారిదే ఎంత చదువుకుంటేం ఏం? మనిషికి మంచీ న్యాయం లేకపోయాక.

ఇంటి ఆడబిడ్డని ఒప్పిస్తే జయం కాదు. పోనీ రాజ్యం వెళ్ళిపోతానంది. తను వెళ్ళాక ఎలాగైనా భర్తను బ్రతిమాలుకుందామనుకున్నాను. ప్రతి స్త్రీ తన భర్త ఆదరణ తప్ప ఏమీ కోరుకోదు. పతి ఆదరిస్తే చాలు. ఇంకేమీ అక్కర లేదు. తన భర్త తనకు ప్రేమ భిక్ష పెడితే చాలు. ఆ భార్యకు.

నేనూ అదే భగవంతుణ్ణి ప్రార్థించాను. కాని భక్తుర్ని దేవుడు ఇంకా పరీక్షిస్తాడు. నిజమైన భక్తుడా, కాదా, అని.

'నా చెల్లెల్ని ఒక్కర్తినీ వదిలేసి ఎలా వెళ్తావు?' అని సమాధానం వచ్చింది ఆయన నుండి, తల్లిని చూడాలని ఉందని చెప్తే.

భర్త మాటకు ఎదురు చెప్పలేరు అంధుం కోడండ్రు. సరె ఆ వేసంగి గడిచిపోయింది. యథాప్రకారం స్కూలులో చేరడానికి మరుదులు వచ్చారు. కాని అమ్మను చూడ్డం పడలేదు నాకు. రోజులు అతివ్యధగా గడిచి పోతున్నాయి.

'అమ్మకు సీరియస్‌గా ఉంది వెంటనే రావలసింది' అని రెండుముక్కలు వ్రాసెడు అన్నయ్య. ఇటువంటి సమయంలోనైనా వెళ్ళాలని ప్రయాణమయ్యాను

# తీరని బాధ

'వదినా మా పరీక్షల్లో వెళ్ళిపోతే ఎలా?' అన్నారు మరుదులు. వాళ్ళకి వెనక్కాల వారి అన్నగారి 'ఫన్' వుండనే వుంది. అవి క్వార్టర్లీ పరీక్షలు. మనస్సుంటే మార్గం వుంటుందనే సామెత నాకు వర్తించదు. పోనీ తెగించి ధైర్యంగా వెళ్ళిపోదామా అంటే ఇక కాపురం సవ్యంగా వుంటుందని నమ్మకంలేదు.

క్యాలెండరులో పేజీలు తిరుగుతున్నాయి. పుట్టింటినుండి రమ్మని ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

ఇంట్లో అత్త, ఆడబడుచులు, మరుదులు. చాలా హడావిడిగా ఉంది. పిల్లల ఏడుపులు, పేచీలు. ఆ సమయంలోనే మళ్ళీ ఉత్తరం వచ్చింది.

'ఇదే ఆఖరి ఉత్తరంగా భావించవలసిందని.

'మీ అమ్మగారికి పాపం చూడాలని ఉంది కాబోలు. అలా రాయించారు' అత్తగారి సానుభూతి. 'కులాసాగానే ఉండిపుంటారు.' నాకు నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు ఆ పెద్దావిడ మాటలకు. మనస్సులో బాధ ఎక్కువైపోయింది. కాని ఏం చెయ్యడం? ఎలా?

'అమ్మా ఎందుకే పెళ్ళిచేసారమ్మా. ఎవరి సుఖంకోసం. కన్నతల్లిని చూడ్డానికి పంపించలేకపోతున్నారు. కన్నబిడ్డల మీద తీపి కన్నవారికే తెలుస్తుందంటారు

కాని ఈవిడ ఆరుగురు బిడ్డల్ని కన్నా ప్రేమమాత్రం తెలియని స్త్రీ. లేకపోతే కోడల్ని బాధపెడ్తే కాని అత్తగారికి తృప్తిగా ఉండదా! తనకూతురూ అత్తవారింటికి వెళ్ళింది. ప్రతిపండక్కి తన కూతురు తన ఇంటికి రావడం లేదూ? అలాగే నాకూ తల్లిదండ్రుల్ని చూడాలనుండదూ! తన కూతుళ్ళపై 'తన కెంత మమకారమో నా తల్లికి కూడా నాపై అలా వుంటుందని తెలియదూ! ఇక్కడున్నా నా ప్రాణం ఎంత కటకటలాడిపోతోందో ఎవరికి చెప్పుకోను? ఏం చెయ్యను. ఆ భగవంతుడూ నాపై చిన్న చూపే చూసేడు. ఎంత అత్తగారైనా తల్లిప్రేమను దూరం చేస్తుందా? తనకూతురికి మంచి అత్తగారు దొరికింది. అందుకే ఆవిడకే బాధా లేదు. ఏమీ లేకపోయినా ఉత్తరాలు రాయించి కూతుర్ని రప్పించుకుంటుంది. అలాగే అనుకుంటున్నారు అమ్మకూడా. ఎవరికెటువంటి బుద్ధులుంటే ఎదటివాళ్ళు అలాగే అనుకుంటారు. నాలో నేనే కుళ్ళి కుళ్ళి ఏడ్చేను.


'మీ అమ్మగారికి బాగానే ఉందిట. మనిషిని పంపించేనురే' ఆయన వచ్చి రాత్రి చెప్పారు.

'మనస్సు దిట్టంచేసుకుని ఉన్నాను. అమ్మ మంచంమీదే వుంది. కదల్లేకపోతోంది. అంతా వచ్చారు. నువ్వు ఒక్కర్తివే రాలేదు. నిన్ను కలవరిస్తోంది అమ్మ'—అన్నయ్య ఉత్తరం.

నాలో ఉడుకుమోత్తనం, కోపం అన్నీ వచ్చాయి. కాని ఈ మొండివాళ్ళతో ఎలా? రోజూ మనిషిని పంపిస్తూనే ఉన్నారు. ఇంట్లో అంతమంది ఉన్నప్పుడు కూడా నన్ను పంపించడానికి ఏం బాధ వాళ్ళకి? వీళ్ళా మనుష్యులేనా అన్నభావం మాటిమాటికీ కల్గుతోంది. భర్త 'ఊఁ' అంటే చాలు ఇంకేం ఫర్వాలేదు కాని అసలు ఆయనే వెళ్ళనివ్వకపోతే ఇంక మార్గమేమిటి? అమ్మకెలావుందో? అసలే బలహీనంగా వుంటుంది. నా మనస్సు పరిపరి విధాల వెళ్ళిపోతోంది.

రోజులు భారంగా గడుస్తున్నాయి.

పెద్ద ఆడబడుచూ మొగుడూ వచ్చారు.



మా పినతండ్రి కొడుకు ఉత్తరం వ్రాసాడు. 'ఇదే టెలిగ్రాంగా భావించుకో వలసింది. అమ్మ పరిస్థితి ఏమీ బాగు లేదు. నీకోసమే ఇంకా ప్రాణం విడవ లేదు' ఈసారి రమ్మనికూడా వ్రాయ లేదు.


నేను తెగించి ప్రయాణమయ్యాను. బండి తెప్పించుకున్నాను. ముందే పసి గట్టిన అత్తగారూ ఆడబడచూ రామా పురం వెళ్ళిపోయేరు.

నీరు గారిపోయేను, నేను చేసేదిలేక. 'ఇంట్లో అల్లుణ్ణి పెట్టుకుని నీ పెళ్ళాం ఎలా వెళ్తుంది? దేనికైనా సమయం ఉండాలి' అని మామగారు హెచ్చరించేసరికి, తండ్రిమాటలకు గౌరవం ఇచ్చాడా సుపుత్రుడు. నిస్సహాయురాలినయ్యేను.

గదిలోనే పడుక్కుని కుమిలి కుమిలి ఏడ్చాను. ఎవరికి అల్లుడు? నాకా అల్లుడు! అల్లుణ్ణి ఇంట్లో వదిలి వెళ్ళిన అత్తగారికి అల్లుడు కాదు. కట్టుకున్న భార్యకు అక్కర్లేదు ఈ అల్లుడు. నాకూ అల్లుడు. అల్లుడట. ...అల్లుడు.

ఇంక నేను రాననే అనుకున్నారు కాబోలు. అంతా నాకు అమ్మమీద ప్రేమ లేదనుకుంటారు. అంతేగా. అంతకుమించి ఇంకెవరూ ఏమీ అనుకోరు. అమ్మా! నువ్వూ అలాగే అనుకుంటావామ్మా! అలా అనుకోకమ్మా. నువ్వైనా నా బాధ అర్థం చేసుకోమ్మా. ఇక్కణ్ణుంచి నేను చెప్తే మాత్రం నీకేం వినిపిస్తుంది, నా పిచ్చి కానీ. నాకోసం నువ్వు చూడకమ్మా! ఈ లోకంలో ఇంకా ఎందుకు? త్వరగా వెళ్ళిపోమ్మా. నువ్వు బతికుంటే రావా


తీవ్రమైన బెణుకునొప్పి నిమిషాలలో పోయింది!



అమృతాంజనం




ప్రభావం వల్లనే!

బెణుకులు, జలుబులు, తలనొప్పి కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

(AM-[illegible])

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు - బొంబాయి - కలకత్తా
న్యూఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

# తీరని బాధ

లని నేను ఇంకా బాధపడుతూనే ఉంటాను. పండగలకీ, పుణ్యానికీ ఎప్పుడూ వెళ్ళనవలేదు. ఈ సమయంలో వెళ్ళమని వాళ్ళే పంపించవలసివచ్చి వెళ్తానంటే ఇన్ని ఆటంకాలు పెడుతున్నారు. నవమాసాలు మోసి కని పెంచి పెద్దచేసి మంచి సంబంధముని చేసారు. ఎంత మంచివాళ్ళో! అవసరం వచ్చినప్పుడు మంచితనం చూపించాలి. ఇంక చచ్చిపోయాక చూడనా? అంతే అంతే మాట్లాడాలి.' కన్నీళ్ళు కూడా కరువయ్యాయి.

'భారతీ' నెమ్మదిగా పిల్చారు ఆయన నన్నూ. నాకు అప్పటికి ఏమీ అర్థంకాలేదు. ఏదో వార్త తెచ్చారు మొహమే చెప్తోంది. ఈ ఇంట్లో అందరికీ నేనంటే బాగా ఇష్టం. ప్రశ్నార్థకంగా చూసాను.

'భారతీ మీ అమ్మగారు పోయారుట.' నిన్నటి నుంచీ ఏడుస్తున్నావని చెప్పారు ఆయన.

'అమ్మ పోయిందా! అమ్మ చచ్చిపోయిందా? చివరకు నాకింకే బాధ లేదు. ఎప్పటికైనా ఈ లోకంలో నుండి వెళ్ళిపోవలసిందే. ఎప్పుడెప్పుడంటూ ఎదురుచూసాను ఎలా వచ్చానో నాకే అర్థంకావటం లేదు. తర్వాతం జరిగిందో తెలియదు! నాకు.

కళ్ళు తెరిచేసరికి అందరూ నా చుట్టూ చేరి నన్నే చూస్తున్నారు. నాకంతా అయోమయంగా ఉంది.

'పోనీ ఒక్కసారైనా చూడలేదు. ఒక్కసారి వెళ్ళవలసింది' అత్తగారి మాటలకు ఆశ్చర్యపోయాను నేను. ఇన్నాళ్ళూ చేసింది ఇదేనా, ఈ మాట ఎలా అనగలుగుతోంది?

'వెళ్ళు' అన్నారు నిదానించి.

ఇలా అయిపోయాక అంతా ఇలాగే అంటారు. అప్పుడు ఎప్పుడైనా నాకే తల్లిమీద ప్రేమ నాకే లేదు.

'నీ వెందుకు వెళ్ళాలి? వెళ్ళకు' అన్నాను వాళ్ళమాటలు వినలేక. నాకు పిచ్చెక్కిందనుకున్నారు కాబోలు—

'ఒరే మాధవా. తీసికెళ్ళరా ఒకసారి వాళ్ళవూరు చూసొస్తుంది. వెళ్ళకపోతే ఏమనుకుంటారు అంతా. ఏదో మనమే పంపించలేదనుకుంటారు.'

వెళ్తానంటే పంపించలేక పోయారు. విరక్తి కలిగి వెళ్ళనంటే బలవంతంగా పంపిస్తున్నారు. ఆయనకు సెలవు దొరకని సహాయకర్తనే పంపించారు మా వూరికి.

అన్నయ్య స్టేషనుకి వచ్చాడు నా కోసం. అన్నయ్య తలగుండు చూసేసరికి ఏడుపాగలేదు. అన్నయ్య ఓదార్చాడు. ఎంత ఏడుస్తే మాత్రం అమ్మ వస్తుందా? ఇంకెక్కడి అమ్మ.

అది పల్లెటూరు. అందరూ నన్ను చూసేరు వస్తూంటే. అందరి ముఖాలూ తప్పించుకున్నాను. కాని ఎంతసేపు తప్పించుకుంటాను!

'ఏంటమ్మా! నీ గురించే నా మీ అమ్మ కలవరించింది? ఒక్కసారి వచ్చి చూసి వెళ్తే అవిడ ఆత్మకి శాంతి కలిగేది' ఒక ముత్తయిదువ ఓదార్చింది, ఇంట్లో అడుగు పెట్టేసరికి.

'నీ కోసం కలవరించి కలవరించి ప్రాణం వదిలిందమ్మా. ఇంట్లో అంత మంది వుండీ రాలేక పోయావమ్మా!'— ఇంకొక ఆవిడ.

ఇప్పుడు అమ్మ పోయిందనే బాధకన్నా ముత్తయిదువల మాటలకి బాధ ఎక్కువయింది. ఒరోమూలా కాకుల్లా పొడుచు మాటలతో. అప్పుడు, వాళ్ళనే తిట్టాలనిపిస్తుంది ప్రేమ.

'అమ్మా భారతీ! నాల్గు రోజుల నుంచీ కాకులు అన్నం ముట్టలేదు. రోజూ కాకులకోసం వడిగాపులు పడి అవస్థ పడేవాళ్ళం. ఇవాళ అన్నం పెట్టగానే కాకులు చుట్టుముట్టాయి! వాటికి ఎంత జ్ఞానమో! అమ్మ ఆత్మ శాంతిస్తుందిలే. పోనీ ఈ పదిరోజుల్లోనైనా వచ్చావు. అమ్మని నువ్వు చూడలేకపోయినా, నిన్ను అమ్మ చూస్తుందిలే, పైనుండి,' అన్నయ్య మాటలకు కాస్త ఊరట కల్గింది నాలో.

నేనేదో తప్పు చేసినట్లు చూస్తున్నారు నలుగురు నా వైపు. పోనీ అమ్మకి నేను వచ్చినాను. అమ్మ మనస్సుకి శాంతి కల్గితే అంతే చాలు.

అమ్మా! నేను నీ దగ్గరకే వస్తున్నానమ్మా. అప్పుడు నా బాధంతా చెప్పుకుంటాను. అమ్మా! నిన్నింత క్షోభ పెట్టినందుకు క్షమించమ్మా. నేను మాత్రం కావాలని ఏం చేసాను, అమ్మా!'...వెక్కివెక్కి ఏడ్చుకుంది.

* * *

ఆయన వచ్చి తలుపు కొట్టడంతో లేచుకున్నాను. నారాయణ వెళ్ళి తలుపు తీసాడు. ఇప్పుడు నేనెంత సుఖంగా ఉంటే ఏం లాభం. కడసారి అమ్మను చూడలేక పోయాను. ఇదే నా బాధ. ఎప్పటికీ తీరనిబాధ.

పాపం. సుభద్ర కూడా నాలాంటిదే. నా అంత అదృష్టవంతురాలు అవుతుంది.

ఎంత అదృష్టవంతురాలైనా ఇటువంటి బాధ ఎన్నాళ్ళైనా అనుభవించాలి. మేడలున్నా, మిద్దెలున్నా నా కెన్నున్నా ఈ బాధ ముల్లులా గుచ్చుకుంటూనే ఉంటుంది.

'ఇదిగో భారతీ... సుభద్రా నీ స్నేహితుడు ఏం పంపించాడో. నీ ప్రాణ స్నేహం నేనుంటే' అంటూ ప్యాకెట్ విప్పారు. ధగధగ మెరిసే, కెంపుల నెక్లెస్ పంపారు. మేచింగ్ నైలెక్స్ చీరా అన్ని కొనుక్కు. 'ఇదిగో ఈ చీర చూడు' అని ప్రక్కనే ఉన్న కంచి పట్టు చీరలో కొన్ని చంద్రవంకలను చూపి తీసారు, మెరుస్తోంది. చీరంతా జరీతో మెరిసిపోయింది.

సుభద్రను తల్చుకుంటే జాలేసింది. తల్లి ప్రాణం పోయి కన్నా సీమంత్రానికి పెరటూరా ఏడుపుల మధ్య చేసుకొని ప్రస్తుతంలోకి వచ్చాను. కాని ఇది తీరని బాధ. ●

